# INCE కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం. 01/2024-25

# మహాజనసభను జయప్రదం చేసిన వారికి ధన్యవాదములు !

# ప్రమాద భీమా పధకం ద్వారా 10లక్షలు భీమా సహాయం చెల్లింపు !!

# సభ్యులు ప్రమాద,ఆరోగ్య భీమా పధకాలలో చేరాలని విజ్ఞప్తి !!!

గౌరవ సభ్యులారా ! -ఐ.యన్.సి.ఇ.కోపరేటివ్ సొసైటీ

తేది 28-03-2024 (గురువారం) జరిగిన ప్రతినిధుల మహాజనసభలో ప్రవేశపెట్టిన అన్ని ఎజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించి మహాజన సభను జయప్రదం చేసిన ప్రతినిధులకు ధన్యవాదాలు. కొంతమంది సభ్యులు, అలాగే ప్రతినిధులు మాట్లాడిన సలహాలు సూచనలను సభ్యుల దృష్టికి తెస్తున్నాము. డిబిఎఫ్ పథకం నెలవారి రుసుమును పెంచి, సహాయాన్ని కూడా పెంచాలని కోరారు. ఈ పథకం అమలు చేసి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నది. మరికొద్ది కాలం దీని అమలును పరిశీలించిన తరువాత ఆర్ధిక సహాయం పెంపుకు సంభందించి తగు నిర్ణయం చేయడం జరుగుతుంది. మన సొసైటి ఎడ్యుకేషన్ లోన్లు ఇస్తే బాగుంటుందని తెలిపారు. వారికి సొసైటి ఇప్పటికే సభ్యుల అవసరాల నిమిత్తం తక్కువ కాల పరిమితితో (షార్ట్ టర్మ్) లోన్లు మంజూరు చేస్తుందని తెలిపాము. ప్రతి నూతన సంవత్సరమునకు సొసైటి నుండి ఇచ్చే ఆఫీస్ క్యాలండర్ సంఖ్యను పెంచాలని, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకి మెడికల్ ఎయిడ్ ఫండ్ ద్వారా ఇచ్చే ఆర్ధిక సహాయాన్ని పెంచాలని, సభ్యులకు ఋణాలను NEFT పద్ధతి ద్వారా చేసే విధానాన్ని పరిశీలన చేయాలని కోరారు. వీటన్నింటిని లోతుగా పరిశీలించి పాలకవర్గం తగు నిర్ణయాలు చేసి సభ్యులకు తెలియజేస్తాము. మరికొంత మంది ప్రతినిధులు మహాజనసభ నివేదికలో వారికి ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

సహకార రంగ చట్ట ప్రకారం సంవత్సరానికి రెండు మహాజనసభలు జరపాలి. దీనికి సభ్యుల నుండి ఎన్నుకోబడిన ప్రతినిధులు హాజరై సొసైటి ఆర్ధిక కార్యకలాపాలు, అలాగే మహాజనసభ నిర్ణయాలను తిరిగి సభ్యులకు తెలియజేయడం, వారికి వీటి మీద అవగాహన కలిగించడం ప్రతినిధుల ప్రధాన బాధ్యత. మహాజనసభలో ప్రతినిధుల హాజరు పెరగవలసి ఉంది. కాబట్టి సభ్యులు, ప్రతినిధులు దీనిపై చర్చించి తగిన సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి.

**ప్రమాద భీమా :** మన సొసైటి సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆర్ధిక సహకారం అందించుటకు గత 31 సంవత్సరాల నుండి ప్రమాద భీమా పధకాన్ని అమలు జరుపుతున్న సంగతి మీకు తెలుసు. మన సొసైటి సభ్యులు శ్రీ కె గోపి కృష్ణ గారు, GL No. 17294, CIN NO. 86801, CM, MPM, ND(V) వారి జీవిత భాగస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి ప్రమాద భీమా క్లయిము మొత్తం రూ. 10,00,000/- లక్షల చెక్కును గౌరవ T N ROY, CAO, CCPO, HQENC వారి చేతుల మీదుగా సభ్యునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన గౌరవ CCPO గారికి మరియు న్యూ ఇండియా ఇన్సూరెన్సు కంపెని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. మన సొసైటి సభ్యులు శ్రీ ఈ భాస్కరరావు గారు, GL NO. 21475, EMP NO. 23313, C NO. 01PN, MPS, ND(V) వారు మరియు సభ్యుడు శ్రీ ఓ శివ కుమార్ గారు, GL NO. 22371, EMP NO. 22654, C NO.11, FAB, ND(V) వారు ప్రమాదాలలో మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి ఇన్సూరెన్స్ క్లయిము నిమిత్తం ఇవ్వవలసిన పత్రాలు అన్ని ఇంకా ఇవ్వలేదు. 2023-24 ఆర్ధిక సంవత్సరంలో రూ20,00,000/-లక్షల పాలసీకు సంబంధించి రెండు క్లయిములు, రూ 10,00,000/-లక్షల పాలసీలో ఒక క్లయిము రావడం జరిగింది. మొత్తంగా 50,00,000/-రూపాయలు ఇన్సూరెన్స్ కంపెని వారు చెల్లించవలసి ఉంది. దీనిలో ఇప్పటికే రూ.10,00,000/-లు చెల్లించారు. మన సొసైటి 2023-24 ఆర్ధిక సంవత్సరంలో రుసుము రూ. 54,86,072/- లు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన పన్నులు 9,87,493/-రూపాయలు కలిపి మొత్తం 64,73,565/- రూపాయలు ఇన్సూరెన్సు కంపెనీకి చెల్లించాము.

గత మూడు సంవత్సరాల క్లయిముల మొత్తాన్ని తీసుకొని, 2024-25 ఆర్ధిక సంవత్సరానికి ప్రమాద భీమా రుసుమును భారీగా పెంచి వేశారు. సొసైటి పాలకవర్గం గత 10 సంవత్సరాల కాలం నుండి ఇప్పటి వరకు సొసైటి చెల్లించిన ప్రీమియం మొత్తం, అలాగే సొసైటి పరిధిలో వచ్చిన క్లయిములు మరియు ఇన్సూరెన్స్ కంపెని వారు ఇప్పటివరకు చెల్లించిన క్లయిము వివరాలను రాతపూర్వకంగా తెలియజేశాము. గతంలో సరాసరి క్లయిములు మనం చెల్లించిన దానికన్నా తక్కువే ఉన్నాయి. ఈ వివరాల తో పాటు గత 31 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో ఉన్న న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో అనుబంధం, సభ్యులకు సొసైటి అందజేస్తున్న సేవలను రీజనల్ జనల్ మేనేజర్ గారి దృష్టికి తీసికొని వెళ్ళాము. పాత ప్రీమియం కొనసాగించాలని విజ్ఞప్తి చేశాము. సుదీర్ఘ చర్చలు అనంతరం 3 క్లయిములు వచ్చిన నేపథ్యంలో సభ్యుని వ్యక్తిగత భీమా ప్రీమియంను రూ.833/-గా, జీవిత భాగస్వామి భీమా ప్రీమియంను రూ. 233/-గా, డిపెండెంట్ చిల్డ్రన్ భీమా ప్రీమియంను రూ. 168/- గా, డిపెండెంట్ పేరెంట్స్ భీమా ప్రీమియంను రూ.185/-గా మార్పులు చేసి కొటేషన్ ఇవ్వడం జరిగింది. మనం చెల్లించే ప్రీమియం ఇన్సూరెన్స్ క్లయిములను బట్టి నిర్ణయించబడతాయని మనందరికీ తెలుసు. మొత్తం పరిస్థితిని సమీక్షించిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థతోనే ప్రమాద భీమాను ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని పాలకవర్గం అభిప్రాయపడింది. ఈ క్రింద పట్టికలో చూపిన విధంగా కుటుంబ సభ్యులకు కూడా ప్రమాద భీమాను చేసుకోవచ్చును.

**PERSONAL ACCIDENT POLICY - 2024-25**

| For | Coverage (Rs.) | Amount (Rs.) |
|---|---|---|
| Member | 20 Lakhs | 833 |
| Spouse | 10 Lakhs | 233 |
| Children | 05 Lakhs | 168 |
| Parents | 05 Lakhs | 185 |

**గమనిక :** ప్రమాద భీమాను సభ్యునికి 20 లక్షలు, సభ్యుని జీవిత భాగస్వామికి 10లక్షలు, సభ్యులపై ఆధారపడిన తల్లిదండ్రులకు, పిల్లలకు 5 లక్షలుగా ఉంటుంది. ఈ పాలసీ 5 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడుతుంది. దీనిని సభ్యులందరూ గమనించగలరు.

**మెడిక్లెయిమ్ :** మన సభ్యులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలు కోసం ఆరోగ్య భీమా (మెడిక్లెయిం) పాలసీను అమలు జరుపుతున్న సంగతి మీకు తెలుసు. సభ్యులు అనేక సంవత్సరాలుగా రూ. 20,000/- లు, 1,00,000/- ల పాలసీలలో కొనసాగుతున్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ చట్టంలో తీసుకు వచ్చిన మార్పుల వలన, మెడిక్లెయిం పాలసీ ద్వారా అందించే వైద్య సహాయానికి పరిమితులు విధించారు. అందువలన మనకు వాస్తవంగా జరిగిన వైద్య ఖర్చులుతో సంబంధం లేకుండా, మనం దరఖాస్తు చేసుకున్న బిల్స్ పూర్తిస్థాయిలో చెల్లించడం లేదు. చిన్న చిన్న జబ్బులకు లక్షల రూపాయలు మనం బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. దీనివలన రూ.20,000/- మెడిక్లెయిమ్ పాలసీ ఉపయోగం చాలా తక్కువగా ఉన్నది. దీనికి బదులుగా లక్ష రూపాయల పాలసీకి మారిపోతే మంచిదని పాలకవర్గం అభిప్రాయపడింది. ఈ పథకంలో సభ్యుడు, సభ్యుని భార్య / భర్త తల్లిదండ్రులు, పిల్లలు చేరవచ్చును. సభ్యులు ఈ పాలసీలో కొనసాగాలనుకుంటే న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారిచ్చిన మెడిక్లెయిమ్ ప్రీమియం వివరాలు (వెనుక పేజీలో) చూడగలరు.

ఈ వ్యక్తిగత ప్రమాద భీమా పథకం 16-04-2024 నుండి ఆరోగ్య భీమా పథకం 22-04-2024 నుండి అమలలోకి వస్తుంది. ఈ స్కీమ్‌లో ఇప్పటికే ఉన్న వారి సభ్యత్వం రెన్యువల్ చేయబడుతుంది. కొత్తగా చేరదలుచుకున్న వారు మరియు విరమించుకోవాలనుకునేవారు తేది.10-04-2024 లోపు రాతపూర్వక దరఖాస్తు ద్వారా సొసైటికి తెలియజేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారాలు పాలకవర్గ సభ్యుల వద్ద, సొసైటిలోనూ లభ్యమవుతాయి.

పాలకవర్గం తరుపున

అభినందనలతో...

యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి

ఐ.యన్.సి.ఇ కోపరేటివ్ సొసైటి

విశాఖపట్టణం

తేది:01-04-2024

# INCE Co-operative Society circular No. 01/2024-25

# THANKS TO ALL WHO MADE THE GENERAL BODY SUCCESSFUL!

## Rs.10 LAKHS INSURANCE AMOUNT PAID AS AN ASSISTANCE THROUGH PA INSRUANCE SCHEME ! MEMBERS ARE REQUESTED TO JOIN ACCIDENT AND HEALTH INSURANCE SCHEMES !

**Dear Honourable members !** **-INCE Co-operative Society**

Thanks to the representatives who unanimously approved all the agendas introduced in the General Body Of the representatives held on 28-03-2024 (Thursday) and made successful. We bring to the notice of the members the suggestions made by some members as well as the representatives. It is suggested to increase the monthly DBF subscription and the benefit. This scheme has been implemented for about two years. After examining its implementation for some more time, an appropriate decision will be taken regarding the increase in financial assistance. Some members viewed that it would be good to introduce education loans. We told them that the society already granting Short Term(ST) loans to meet such purposes. Some members viewed increasing the number of office calendars given by the society for every new year, to increase the assistance given through medical aid for chronic health problems and to consider the procedure of disbursement of loans to members through the NEFT method. All these will be looked into deeply and the board of management will take appropriate decisions and inform the members. Some of the members have raised doubts about the General body report and all doubts are clarified.

According to the Co-operative societys Act, two General Bodies should be conducted in a year. It is the responsibility of the elected representatives to inform members about financial transactions and general body decisions. Attendance of representatives in the General body should increase. Therefore, members and representatives are requested to discuss this and give appropriate suggestions to us.

You are aware that since last 31 years we have been running accident insurance scheme to provide financial support to our society members and their family members in case of accidental death. We regret to inform you that one of the members of our society Shri.K.Gopi Krishna, GL No.17294,CIN NO.86801,CM,MPM, ND(V), his spouse expired in a road accident and accident insurance claim amounts to Rs. 10,00,000/- cheque was handed over to the a member who is nominee by Shri T N ROY,CAO,CCPO,HQENC. Special thanks to Honorable CCPO and New India Insurance Company for supporting. We also regret to inform that some of our members of our society Shri E Bhaskara Rao, GL NO. 21475, EMP NO. 23313, C NO. 01PN, MPS, ND(V) and Shri O.SHIVA KUMAR, GL NO. 22371,EMP NO. 22654, C NO.11, FAB, ND(V) were passed away in accidents. All the documents required for their insurance claim are yet to be submitted. In the financial year 2023-24 there were two claims in respect of Rs 20,00,000/- policy and one claim for Rs 10,00,000/- lakh policy. A total of Rs.50,00,000/- is yet to be payable from the insurance company. Out of which already Rs. 10,00,000/- was paid. Our Society's paid net premium for the financial year 2023-24 is Rs.54,86,072/- Taxes paid to the Central Govt Rs.9,87,493/ Total premium of Rs.64,73,565/- paid to the insurance company.

The accident insurance premium has been enhanced for the financial year 2024-25, taking the sum of the last three years of claims. The board of management of the society has informed in writing about the amount of premium paid by the society from the last 10 years till date, as well as the claims received from the society and the claims paid by the insurance company so far. In the past the average claims were less than what we paid. In addition to the details, we brought to the knowledge of the Regional General Manager about the association with New India Insurance Company from past 31 years and the services provided by the society to the members. We appealed to continue the old premium amount. After taking into consideration of 3 claims and discussions held with them a quotation was received with premiums for the member Rs. 833/, Spouse Insurance Premium Rs. 233/-, Dependent Children insurance premium is Rs. 168/-, Dependent Parents insurance premium is Rs. 185/-. We all know that the premium we pay is decided by the insurance claims. After looking into the overall situation, the management is of the opinion that the accident insurance should be continued with the public sector company this year as well. Accident insurance can also be taken for family members as shown in the table backside.

| MEDI-CLAIM POLICY - 2024-25 | | | |
|---|---|---|---|
| Mediclaim for Rs. 20,000/- | | Mediclaim for Rs. 1,00,000/- | |
| Age(Yrs) | Premium (Rs.) | Age(Yrs) | Premium (Rs.) |
| 00-35 | 291 | 00-35 | 1697 |
| 36-45 | 305 | 36-45 | 1834 |
| 46-50 | 495 | 46-50 | 2924 |
| 51-55 | 747 | 51-55 | 4522 |
| 56-60 | 966 | 56-60 | 5947 |
| 61-65 | 1168 | 61-65 | 7056 |
| 66-70 | 1333 | 66-70 | 8054 |

**Note:-** Accident insurance is 20 lakhs for member, for spouse of member 10 lakhs, 5 lakhs for dependent parents and children of members. This policy is only given to those aged between 5 years to 70 years. This is to be observed by all members

**Mediclaim:** You are aware that we are providing mediclaim policy for medical facilities to the family members of our society members. Over the past several years, members have been paying a premium of Rs. 20,000/- and Rs.1,00,000/- policies which is continuing. Due to the changes brought in by the government in the insurance Act, the medical assistance provided through the mediclaim policy has been restricted. In this context, the expenses actually incurred by us are not being paid in full with regard to the amount claimed. We have to pay lakhs of rupees bills for minor illnesses. Due to this the utilization of Rs.20,000/- mediclaim policy is very less. Instead of this, the board of management is of the opinion that it would be better for Rs.1,00,000/- policy.

This Personal Accident Insurance Scheme will come into effect from 16-04-2024 and Mediclaim policy Scheme from 22-04-2024. The existing membership in this scheme will be renewed. New entrants and withdrawals should inform the society by written application on or before 10-04-2024. Application forms are available with Board of Directors and at the Society.

**With Regards**

**Board of Management.**
**Y A Rajesh, Secretary**
**INCE Co-operative Society**

**Visakhapatnam**
**Date:01-04-2024**